19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 26 ఆగస్టు 2025 పేజీలు : 8

## అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 25:** గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సోమవారం ధర్మపురి మండలంలోని ఆక్సయ్ పల్లి, బోదరీ నక్కల పేట్, చెరువుగూడెం, దుబ్బల గూడెం గిరిజన అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగే వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. గిరిజన గ్రామాలు మరియు తండాలలో జరిగే అభివృద్ధి పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ ఇంజనీరింగు అధికారులు, ఎంపిడిఓలతో తెలుసుకున్నారు.ఇప్పటికే మంజూరు ఐయినా పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇంకా గిరిజన గ్రామాలకు, తండాలకు కావాల్సినటువంటి సీసీ రోడ్లు, బిటి రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాల భవనాలు,అంగన్వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ భవనాలు, వాటర్ ట్యాంకులు, విద్యుత్ స్తంభాలు అవసరమైన వాటిని గుర్తించి అంచనాలను తయారు చేయాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గిరిజన అభివృద్ధి శాఖ అధికారి రాజ్ కుమార్, డి పి ఓ మదన్, పి ఆర్ ఎగ్జక్యూటివ్ ఇంజనీరు లక్మన్ రావు, ఎంపీడీవో, పత్తి రవీందర్,ధర్మపురి తహసిల్దార్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

### బాధితుల సమస్యలకు

## తక్షణ పరిష్కారానికి చర్యలు



**-జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25 :** బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటూన్నామని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 15 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఓదెల దేవస్థానం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్





**మంత్రి లక్ష్మణ్‌కుమార్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (ఓదెల )ఆగస్టు 25:** రాష్ట్రంలోని ప్రముఖ పుణ్య క్షేత్రాల్లో ఒకటైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ రూపొందిస్తామని సాంఘిక సంక్షేమ, గిరిజన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ఓదెల దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, మాస్టర్ ప్లాన్ రూపొందించి అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డిని కలుస్తామన్నారు. కొత్త పాలకమండలి అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ, మంత్రులు శ్రీధర్ బాబు, కొండ సురేఖ, లక్ష్మణ్ కుమార్ ల సహకారంతో రాబోయే రెండేళ్లలో ఓదెల దేవస్థానం లో భక్తులకు అన్ని రకాల వసతులు సౌకర్యాలను మెరుగుపరిచి అభివృద్ధి చేస్తామన్నారు. ఇప్పటికే 18 మసాల కాలంలో నియోజకవర్గం లో 200 కోట్ల రూపాయల మేరకు అభివృద్ధి చేపట్టినట్టు తెలిపారు. ఒగ్గు కళాకారులకు ఆలయం ఆదాయంలో వాటా పెంచుతూ ప్రభుత్వం నుండి జారీ చేయించిన జీవోలను ఒగ్గు పూజారులు, కళాకారులకు అందించారు. ఎమ్మెల్సీ టీ భాను ప్రసాద్ రావు మాట్లాడుతూ, అభివృద్ధి కోసం ప్రణాళికలు రూపొందించి సీఎం సహాయం కోరుతామని తెలిపారు. ఆలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, లైబ్రరీ జిల్లా చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ లు ఈర్ల స్వరూప, మినుపాల ప్రకాష్ రావు, ప్రేమ్ సాగర్ రావు, ఆకుల మహేందర్ పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా గ్రీన్ డే ఉత్సవాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25 :** విద్యార్థులకు ప్రాథమిక దశనుండే సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతంగా అవగాహన కల్పించాలని వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహకాలను సకాలంలో అందించి వారిని సమాజంలో ముందంజలో నిలిపేటువంటి అవసరం ఎంతగానో ఉందని అల్ఫోర్స్ ప్రిన్సిపాల్ అన్నారు. శివవీధిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి గ్రీన్ డే ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు వివిధ అంశాలను విశ్లేషణాత్మకంగా సంగ్రహంగా సమగ్రంగా విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందని, విద్యార్థులకు మరింత ఉత్సాహం కలిగించడానికి విషయాల పట్ల ఆసక్తిని పెంపొందించడానికి వివిధ రకాల కార్యక్రమాలను చేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమాలను నిర్వహించడం వలన విద్యార్థులకు అంశాల పట్ల పట్టు సాధిస్తారని మరియు వాటిలో నైపుణ్యం సాధించి అగ్రగామిగా నిలిచేందుకు అవకాశం ఉంటుందని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని వారు తెలిపారు. పాఠ్యాంశాలో భాగంగా నేడు పాఠశాలలో విద్యార్థులకు గ్రీన్ డే ఉత్సవాలను చాలా ఉత్సాహంగా, ఉల్లాసంగా నిర్వహించడం జరిగిందని వారు తెలుపుతూ విద్యార్థులందరూ అంశాలను సృజనాత్మకంగా గుర్తు పెట్టుకోవడానికి ప్రయత్నించి పై చేయి సాధించాలని వారు కోరారు. వేడుకల సందర్భంగా పాఠశాల ప్రాంగణాన్ని వివిధ రకాల గ్రీన్ వస్తువులతో సుందరంగా అలంకరించి వేడుకలకు మరింత వన్నె తెచ్చారు. ముఖ్యంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు సంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారం లేకున్నా... పార్టీకి అండగా ఉన్నాం

**-పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకున్నాం**
**-వలసలతో నమ్ముకున్న కార్యకర్తకు నష్టం**
**-ఏఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్‌కు వినతి**
**-పాత వారికే అవకాశం హామీ ఇచ్చిన మీనాక్షి నటరాజన్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25:** రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి కాంగ్రెస్ పార్టీకి అండగా ఉన్నామని వలసలతో నమ్ముకున్న కార్యకర్తలకు నష్టం జరుగుతుందని జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూడూరులో జరిగిన ఉమ్మడి కరీంనగర్ సమావేశంలో ఏఐసిసి సెక్రెటరీ మీనాక్షి నటరాజన్ కు సోమవారం జగిత్యాల నియోజకవర్గ, జగిత్యాల,రాయికల్, సారంగాపూర్, బీర్పూర్ నాయకులు వినతి పత్రాన్ని అందించారు.కాంగ్రెస్ బలోపేతం కోసం ఎన్నేళ్లుగా పార్టీ కార్యకర్తలు అనేక కష్టాలు,హింసలు,అణచివేతలు, కేసులు,అరెస్టులు, అవమానాలు ఎదుర్కొని పార్టీ సిద్ధాంతం కోసం మా పోరాటం ఆగలేదని వివరించారు. గ్రామ,మండల,నియోజకవర్గ స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను, భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలే తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి తరువాయి కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తల కష్టాలు తీరాయని అనుకునే లోపే పెను భూతంలా బిఆర్ఎస్ లో గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరికతో నమ్ముకున్న కార్యకర్తలకు నష్టం చేస్తూ మన పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన బి ఆర్ ఎస్ కార్యకర్తలకు జీవం

-2లో

## కోరుట్లలో నాత్ పోటీలు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 25 :** అలీ ఫౌండేషన్ కోరుట్ల ఆధ్వర్యంలో జమాతే ఇస్లామీ కార్యాలయం ఓరియంటల్ అరబిక్ ఫైజుల్ ఉలూమ్ స్కూల్‌లో ఆదివారం అద్భుతమైన నాత్ పోటీలను నిర్వహించారు.ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల ప్రేమ, భక్తిని యువతరంలో పెంపొందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 48 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నాత్‌లు ప్రదర్శించారు. న్యాయ నిర్ణయితలుగా ముఫ్తీ ముహమ్మద్ ముజీబ్-ఉర్-రెహ్మాన్ ఖాస్మీ,ముజామిల్‌లు ఈ పోటీ ఫలితాలు ఆగస్టు 31,2025న కోరుట్ల గడి గుర్జు మార్కెట్ రోడ్ సమీపంలోని ఏజేయం ఫంక్షన్ హాల్‌లో ప్రకటించబడతాయని నిర్వాహకులు తెలిపారు.

## ఎమ్మెల్యేను కలిసిన ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25 :** జగిత్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అభివృద్ధి సోసైటి కమిటి చైర్మన్ జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశాల మేరకు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి అభివృద్ధి సొసైటి కమిటిని ఏర్పాటు చేశారు. సభ్యులుగా ఎంపిలు బండి సంజయ్కుమార్, ధర్మపురి ఆర్వింద్, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు డా. యం. సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యం, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తో పాటు ఇతర సభ్యులుగా రెడ్ క్రాస్ సోసైటి జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, పెన్షనర్స్ అసోసియేషన్అధ్యక్షుడు గంగారాజం, సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, సిటి కేబుల్ నిర్వహకులు టివి. సూర్యంలు నియమితులయ్యారు. సోమవారం రెడ్ క్రాస్ సొసైటి జిల్లా కార్యదర్శి మంచాల కృష్ణ, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గంగారాజం, సీనియర్ పాత్రికేయులు సిరిసిల్ల శ్రీనివాస్, సిటి కేబుల్ నిర్వహకులు టివి.సూర్యంలు జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి తన నియామకానికి సహకరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

## మీనాక్షి నటరాజను కలిసిన డాక్టర్ బెజ్జరపు శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి ,ఆగస్ట్ 25 :** జగిత్యాల జిల్లా గంగాధర మండలంలోని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ముఖ్య కాంగ్రెస్ నాయకులు. కార్యకర్తల సమావేశంలో రాష్ట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కలసి సన్మానం చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్ వేదిక పై జిల్లా ముఖ్య నేతలు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాకూర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా... పార్టీకి అండగా ఉన్నాం

**మొదటి పేజీ తరువాయి...**పోస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పనిచేసిన కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు అందించేందుకు ప్రతిపాదిస్తే అండగా ఉండాల్సిన వలస ఎమ్మెల్యేలు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అధికారంలోకి రాగానే,కొత్తగా చేరిన ఎమ్మెల్యేలు వారి అనుచరులకు మాత్రమే అవకాశాలు వస్తున్నాయని వాపోయారు. మన కాంగ్రెస్ కార్యకర్తలను కాదని టిఆర్ఎస్ నుంచి వచ్చిన నేతలకు నామినేటెడ్ పదవులు, ప్రభుత్వ అవకాశాలు,పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టులు కూడా ఇస్తున్నారని ఎన్నో ఎన్నేళ్లుగా పార్టీ జెండా పట్టి,కష్టపడిన స్థానిక నాయకులు, కార్యకర్తలకు నష్టం జరుగుతుందని తమ దృష్టికి తీసుకు వస్తున్నానని బాధను వ్యక్తపరిచారు.మొన్నటికి మొన్న అభివృద్ధి పనులు అయినా జాతీయ గ్రామీణ ఉపాధి పథకం,ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు,ఇందిరమ్మ ఇండ్లు బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని వివరాలను వినతిపత్రంలో జత చేశామని తెలిపారు. రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికలలో బిఆర్ఎస్ నుంచి వచ్చిన ఎమ్మెల్యేలు టికెట్ నేను చెప్పిన వారికే వస్తుంది అని చెబుతున్నారని పార్టీ నే నమ్ముకున్న మాకు అండగా ఎవరుంటారని అడిగినట్లు తెలిపారు.కార్యకర్తల మనోవేదన విన్న మీనాక్షి నటరాజన్ పార్టీ జెండా మోసిన కార్యకర్తలకే పాత వారికే అవకాశాలు ఉంటాయని మేమంతా మీకు న్యాయం చేయడం కోసమే సమావేశాలు ఏర్పాటు చేస్తున్నామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చిన జగిత్యాల నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు తెలిపారు.

# ప్రణవ్ నివాసంలో కాంగ్రెస్ నేతల సందడి

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 25 :** చొప్పదండి నియోజకవర్గంలో ప్రజా జనహిత పాదయాత్ర ముగించు కొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియో జకవర్గానికి వెళ్ళే క్రమంలో హుజూరా బాద్ మండలం సింగాపూర్ వద్ద కాం గ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడి తల ప్రణవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి తెలం గాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే మాఖన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఇతర ము ఖ్య నాయకులకు సోమవారం సాయం త్రం ఘనంగా స్వాగతం పలికారు. సిం గాపూర్ పంచాయతీ కార్యాలయం నుం డి ప్రణవ్ నివాసానికి ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆయన నివాసంలో అల్పాహా రం అనంతరం కాంగ్రెస్ నేతలు కార్యకర్తలకు అభివాదం చేశారు. అగ్ర నాయకుల పర్యటనతో స్థానిక సంస్థల ఎన్నికల రానున్న నేపథ్యంలో హుజూరా బాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్



ఆగిరినేతల పర్యటన పార్టీ శ్రేణుల్లో జోష్ నింపింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దుందుభి మోగించేలా కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని అగ్ర నేతలు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు, మహిళా విభాగం నాయకులు, బ్లాక్ కాంగ్రెస్, బీసీ, ఎస్సీ, మైనారిటి, యువజ న, ఎన్ఎస్యూఐ, సేవాదళ్ ఇతర అను బంధ నాయకులు పాల్గొన్నారు.

**శభాష్ ప్రణవ్..**

కరీంనగర్ నుండి హుజురాబాద్ మం డలం సింగాపురం కు చేరుకున్న కాంగ్రె స్ నాయకులు ప్రణవ్ నివాసానికి వెళ్లా రు. అక్కడ మీనాక్షి నటరాజ్ తో పాటు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రణవ్తో మాట్లాడారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పరిస్థితి గురించి సమీక్షించారు. బలంగా పార్టీని ముందుకు తీసుకువెళ్లాల ని సూచించారు. తాము అన్ని విధాల అండగా ఉంటామని సీఎం రేవంత్ రెడ్డి కూడా అన్ని విధాల మద్దతునిస్తారని హామీ ఇచ్చారు. ప్రణవ్ తాత దివంగత మాజీ ఎంపీ సింగాపురం రాజేశ్వరరావు గురించి తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు మహేష్ గౌడ్ వివరించారు. ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తు చేశారు. అలాగే పీవీ నరసింహారావు కూడా ఇదే పూర్వ నియోజకవర్గానికి చెందిన వాడని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మీనాక్షి నటరాజన్ దృష్టిలో పడినట్టు అయింది. రాబోయే కాలంలో ప్రణవ్ కు ఏదైనా రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవి విషయమై తప్పకుండా ఆలోచిస్తామని మీనాక్షి నటరాజన్ మహేష్ కుమార్ గౌడ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. ఏది ఏమైనా తన ఇమేజిని పెంచుకోవడానికి ప్రణవ్ కాంగ్రెస్ నేతల పర్యటనను తనకు అనుకూలంగా మలుచుకున్నారు.

# నేత్రదానంతో వెలుగులు..!

**- అపోహలు వీడి నేత్రదానంకు ముందుకు రావాలి**
**- సదాశయ ఫౌండేషన్ సేవలు భేష్**
**- జిల్లా జడ్జి సునీత కుంచాల**
**- నేత్రదాన పక్షోత్సవాలు కరపత్రాలు, బ్యానర్లు ఆవిష్కరణ**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 25.** నేత్రదానంతో మన చూపు సజీవంగా ఉంటుందని, మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించడానికి నేత్రదానం మహా పుణ్యకార్యమని పెద్ద పల్లి జిల్లా జడ్జి సునీత కుంచాల అన్నా రు. నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభో త్సవం సందర్భంగా, సోమవారం పెద్ద పల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు ప్రాం గణంలో సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి




పృథ్వీ రాజ్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి, జిల్లా జడ్జి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆగస్టు 25 నుంచి సెప్టెంబర్ 8వరకు నిర్వహించే నేత్రదాన పక్షోత్సవాల అవగా హన కల్పించే కరపత్రాలు, బ్యానర్లను జిల్లా జడ్జి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా జిల్లా జడ్జి మాట్లాడుతూ... అవయవ దానంలో తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలవడం గొప్ప విషయమ న్నారు. పెద్దపల్లి జిల్లాలో నేత్రదానంపై అవగాహన పెరుగుతోందని, ఇందు కోసం సదాశయ ఫౌండేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు. నేత్ర దానంతో చూపు సజీవంగా ఉంటుందని, మరో ఇద్దరు అంధులకు వెలుగులు ప్రసాదించే గొప్ప పుణ్యకా ర్యమని, అపోహలు, అనుమానాలు వీడి అందరూ మరణానంతరం నేత్రదానం చేయడానికి ముందుకు పిలుపునిచ్చారు. జిల్లాలోని ఓదెల, అబ్బిడిపల్లి గ్రామాల ప్రజలంతా స్వచ్ఛందంగా ముందుకు రావడం స్ఫూర్తిదాయకమని, ఈ గ్రామాలను ఆదర్శంగా తీసుకొని మరిన్ని గ్రామాలు కూడా ముందుకు రావాలని కోరారు. సదాశయ ఫౌండేషన్ ద్వారా ఇప్పటి వరకు నేత్ర, అవయవ దానాలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న తీరు బాగుందని, అందరూ అవగాహన తెచ్చుకొని చనిపోయిన తరువాత నేత్రా లను దానం చేసి, మరో ఇద్దరి దేహంలో ఆ కళ్ళతో సజీవంగా ఈ లోకాన్ని చూసే అదృష్టం పొందవచ్చని, మరో ఇద్దరు అంధులకు పునర్జన్మ ఇచ్చినవారవుత న్నారు. కోర్టులో త్వరలో నేత్రదానం, రక్తదానాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్థామన్నారు. తలసేమియా బాధితులను ఆదుకోవడానికి, త్వరలోనే రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి స్వప్న రాణి రవీందర్ , పబ్లిక్ ప్రాసిక్యూటర్ బాదం రమేష్ కోర్టు లైసెన్సింగ్ ఆఫీసర్ కోటేశ్వర రావు , ఫౌండేషన్ సభ్యులు భీమనపల్లి పృధ్వీ రాజ్ , శ్యాంప్రసాద్, అశోక్, మేన మహేందర్, బొడ్డుపెల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# రైతులు నానో యూరియా వైపు మొగ్గు చూపాలి

**-ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (25) :** రైతులు నానో యూరియా వాడకం పట్ల మొగ్గు చూపించాలని ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ సూచించారు.జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలంలోని డబ్బా , ఏర్దండి గ్రామాలలో సోమవారం రైతులకు క్షేత్రస్థాయిలో నానో యూరియా విని యోగం పట్ల అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు మాట్లాడుతూ ఈ రోజుల్లో ఖరీదైన ఎరువులు, అధిక ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా ఒత్తిడికి గురిచేస్తున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఇఫ్కో ద్వారా తీసుకొచ్చిన నానో యూరియా రైతులకు ఒక కొత్త ఆశాకిరణంగా నిలుస్తోంది.నానో యూరియా అంటే ఏమిటి వాడేవిదానం ,నానో యూరియా అనేది పరంపరాగత గ్రాన్యూలర్ యూరియాకు ప్రత్యామ్నా యంగా అభివృద్ధి చేసిన ద్రవ రూపం లోని ఎరువు.దీనిలో నత్రజని అణువుల ను నానో స్థాయిలో తయారు చేసి, ద్రవంగా ఉంచుతారు. దీని కారణంగా పంటలు వాటిని త్వరగా మరియు సమర్థంగా గ్రహించగలవు. సాధారణ యూరియా కంటే ఎక్కువ ప్రభావం – 500 మిల్లీ లీటర్ల నానో యూరియా బాటిల్, 45 కిలోల గ్రాన్యూలర్ యూరియాకు సమానంగా పనిచేస్తుంది. మట్టిలో నత్రజని నష్టం తగ్గుతుంది – ఇది సాధారణ యూరియా లాగా నేల ద్వారా వృథా కాకుండా, మొక్కపైభాగనా పిచికారీ చేయడం వల్ల నేరుగా ఆకుల ద్వారా పంట గ్రహిస్తుంది. పర్యావరణానికి హానికరం కాదు –నానో టెక్నాలజీ కారణంగా ఇది మట్టి, నీటి నాణ్యతను చెడగొట్టదు.ముడి ఖర్చులు తగ్గిస్తుంది – రైతులకు మితమైన ఖర్చుతో ఎక్కువ లాభం పొందే అవకాశం ఉంది.నానో యూరియా తో పాటు ఇతర పురుగు మందులు కూడా కలిపి వాడటం వల్ల రైతులు పెట్టుబడి కూడా తగ్గుతుంది,పంటలకు రెండుసార్లు స్ప్రే చేయాలి మొదటి దశలో: 30–35 రోజులకు,రెండవ దశలో: 50–55 రోజులకు వాడే విధానం పట్లసుచనలు చేశారు.ఈ కార్యక్రమం లో ఎఎంసి వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, ఎఇఓ లు వినోద్, రవళిక, రైతులు సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్‌కు కమిషన్ విడుదల చేయాలి

**తహసిల్ కార్యాలయంలో డీలర్‌ల వినతి**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (25) :** తెలంగాణ రాష్ట్రం లో రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమిషన్ విడుదల చేయాలని సోమవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల రేషన్ డిలర్ లు మండల కేంద్రంలోని తహసిల్ కార్యలయం లో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారి బియ్యం పంపిణీ చేయడం జరిగిందని,ఆ తర్వాత 2025 జూన్ జూలై ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశాల అనుసారం గా ఉదయం 7 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేశామని, ప్రభుత్వం గత ఆరు నెలలుగా రేషన్ డీలర్లకు రావలసిన కమిషన్‌ను విడుదల చేయడం లేదని,ఏ నెల కమిషన్ ను అదే నెలలోనే డీలర్ల ఖాతాలో జమ చేయలని కోరారు. డిలర్ కమిషన్ సకాలం లో రాక తీవ్ర ఇబ్బందులకు గుర్తైతున్నారని వినతి పత్రంలో సమర్పించారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షులు గోకల నర్సయ్య, ఉపాధ్యక్షుడు దోస నర్సయ్య, కార్యదర్శి టి సుగుణ, కోశాధికారి గట్టు మల్లయ్య మండల రెషన్ డిలర్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ - ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 25 :** కోరుట్ల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఐఎంఏ – ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో, రెనె హాస్పిటల్ సౌజన్యంతో సోమవారం మెగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, మున్సిపల్ కమిషనర్ గుండా రవీందర్ గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, సీనియర్ వైద్యులు డాక్టర్ అనూప్ రావు, ఐఎంఏ అధ్యక్షులు రేగొండ రాజేష్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర చంద్రశేఖర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి మాట్లాడుతూ వర్షాకాలంలో డెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా వంటి వ్యాధులు విస్తరిస్తున్న తరుణంలో ప్రజల ఆరోగ్య రక్షణకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. పేదవారికి ఆసుపత్రుల్లో టెస్టులు చేయించుకోవడానికి ఆర్థిక స్థోమత లేకపోవడంతో ఇలాంటి శిబిరాలు వారికి పెద్ద సహాయకారిగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ప్రతినెలా ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తే ప్రజలకు మరింత మేలు జరుగుతుందని వైద్య రంగానికి చెందిన నిపుణులను కోరారు. శిబిరంలో సుమారు 300 మంది రోగులకు ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ తదితర పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు కూడా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఆకుల మల్లికార్జున్, సీనియర్ పాత్రికేయులు గంగుల రాంగోపాల్, షికారి రామకృష్ణ, సలీం ఫారూఖీ, ఇలియాస్ ఖాన్, చౌలా నవీన్, సమల్ల శ్రీనివాస్, మహమ్మద్ ముబిన్, సాజిద్ అలీ, రాజేందర్, మిట్టపల్లి రమణ, వంగ ప్రభాకర్ తదితర పాత్రికేయులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# కమిషన్ వెంటనే విడుదల చేయాలి



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఆగస్టు 25 :** రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమిషన్ విడుదల చేయాలని సోమవారం తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ డీలర్లు 2025 ఏప్రిల్ మే నెల వారి బియ్యం పంపిణీ చేయడం జరిగిందని,ఆ తర్వాత 2025 జూన్ జూలై ఆగస్టు నెలల బియ్యము ప్రజలకు ప్రభుత్వ ఆదేశాల అనుసారం గా ఉదయం 7గంటల నుండి రాత్రి 10 గంటల వరకు అత్యంత పారదర్శ కంగా పంపిణీ చేయడం జరిగింద న్నారు. ప్రభుత్వం గత ఆరు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయ డం లేదని, ఏ నెల కమిషన్ ఆనెలలోనే డీలర్ల ఖాతాలో జమ చేయని కారణంగా రేషన్ డీలర్ల మైన మేము ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు.ఈ కార్యక్ర మంలో రేషన్ డీలర్ల మండల అధ్యక్షు లు నర్సాపురం రవీందర్,కార్యదర్శి విజయ్,రేషన్ డీలర్ బుర్ర ఆంజనే యులు, పెద్ది సాంబయ్య, మల్లారెడ్డి, గంగయ్య, రమేష్, గంగాధర్, గజంగి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మల తొలగింపు



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి, ఆగస్ట్ 25 :** మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆదేశాలతో గణపతి నిమజ్జనం రోజు శోభాయాత్ర జరిగే రూట్ మ్యాప్ ప్రకారం భారీ వినాయకులకు ఆటంకం కలగకుండా రోడ్డుకు ఇరువైపులా చెట్ల కొమ్మలను లాడర్, సిబ్బంది ద్వారా తొలగించి ట్రాక్టర్ ద్వారా ఎప్పటికప్పుడు లిఫ్ట్ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఆర్ఐ అక్షయ్ కుమార్ ముజీబ్ పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు నెలల కమిషన్ రానందున తీవ్ర ఇబ్బందులు

**-రేషన్ డీలర్లు ఆవేదన**



**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఆగస్ట్ 25 :** మెట్ పల్లి రేషన్ డీలర్లు ఆర్ డి ఓ కి మరియు ఎం ఆర్ ఓ కి మెమొరాండ్ ఇవ్వడం జరిగింది ఐదు నెలల కమిషన్ రానందున తీవ్ర ఇబ్బందులు గురవుతూనము అని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశానికి మెట్ పల్లి పట్టణ మరియు మండల రేషన్ డీలర్లు పాల్గొనడం జరిగింది.

## శివాలయాలలో పూజలు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మాపుర్, యామపుర్, ఫకీర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్,ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని శివలయలలో సోమవారం భక్తుల సందడి నెలకొంది.ఉదయం నుండే భక్తులు గోదావరి పుణ్య స్నానాలను అచరించి.సమిపంలోని శివలయాల లో దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.పలు అలయాలలో అన్నప్రసాద కార్యక్రమాలు జరిగాయి.ఈకార్యక్రమంలో అయా గ్రామల అర్చకులు, అలయ కమిటీ సభ్యులు, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అగష్టు (25) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భారతీయ జనతా పార్టీ బూత్ స్థాయి నాయకులు సోమవారం ఇబ్రహీంపట్నం బిజెపి మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి అధ్వర్యం నిజామాబాద్ లో జరిగే సమావేశం కు బూతు స్థాయి కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమనికీ తరలి వెళ్ళారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సమస్యల పరిష్కారంకు సంఘటితంగా ఉద్యమిస్తాం

**-పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్**



**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 25 :** పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి టీజిఈజేఏసీ ఆధ్వర్యంలో సంఘటితముగా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ అన్నారు.సోమ వారం జిల్లా కేంద్రంలోని టీ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా సంఘ కార్యాల యంలో జిల్లా స్థాయి పెన్షనర్ల సమావేశం జరిగింది.హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలన్నారు. తెలంగాణ ఉద్యమంలోపాల్గొన్న పెన్షనర్లకు ఉద్యోగుల కు ఇచ్చినట్లుగా ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ప్రకటిం చాలన్నారు.ఏప్రిల్ 2024 తర్వాత రిటైర్మెంట్ అయినవారికీ పెన్షనరీ ప్రయోజనాలు సత్వరం చెల్లించాల న్నారు.పెండింగ్ డి.ఏ.లు ఇవ్వాలని, మెరుగైన పీ అర్ ప్రకటించాలని, రూ.398 వేతనం తో నియమించబడ్డ స్పెషల్ టీచర్లకు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని,నగదు రహిత వైద్య చికిత్స కోసం ఈ.హెచ్.ఎస్.ను వెంటనే అమలు చేయాలి.నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి కోరారు. జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి కొయ్యడ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి రాజ్ మోహన్, ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, మెట్ పల్లి అధ్యక్షుడు వి.ప్రభాకర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు,జిల్లా, మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

# డీలర్ల కమిషన్ చెల్లించాలని వినతి



**చురకలు విలేకరి, ధర్మపురి, ఆగస్టు 25 :** రాష్ట్రంలో రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుండి ఆగస్టు వరకు అంటే ఐదు నెలల కమిషన్ రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నమని వెంటనే డీలర్ల కమిషన్ చెల్లించాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ సుమన్ కు మండల డీలర్ల సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. డీలర్ల కమిషన్ త్వరగా విడుదల చేయలని కోరారు.తెలంగాణ రాష్ట్రంలో 17,200 మంది రేషన్ డీలర్లు ఉన్నారని, ప్రభుత్వ ఉత్తర్వుల కనుగుణంగా డీలర్లు 2025 ఏప్రిల్, మే నెలలవారీగా బియ్యం పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఆ తర్వాత 2025 జూన్, జూలై మరియు ఆగస్టు మూడు నెలల బియ్యం ప్రజలకు ప్రభుత్వ ఆదేశానుసారం ఉదయం 7 నుండి రాత్రి 10 గం.వరకు అత్యంత పారదర్శకంగా పంపిణీ చేశామని, ప్రభుత్వం గత ఐదు నెలలుగా రేషన్ డీలర్లకు కమిషన్ విడుదల చేయడం లేదని. ఏ నెల కమిషన్ ఆ నెలలో డీలర్ల ఖాతాలో జమచేయని కారణంగా రేషన్ డీలర్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్లు ఇచ్చే కమిషన్ ను వేరు వేరుగా కాకుండా, పాత పద్ధతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ డీలర్ల కమిషన్ ఒకే సారి విడుదల చేసి డీలర్ల ఖాతాలో జమ అయ్యే విధంగా చూడాలని వినతిపత్రం లో కోరారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ హైమద్ అలీ,గోపతి వెంకటేశ్వర్లు,హరి ప్రసాద్, భూమయ్య,అక్కినపల్లి బుచ్చిరాజం,విజయ,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికమోసం కేసులో ఇద్దరి అరెస్టు

**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 25 :** కోరుట్ల పట్టణంలో ఆర్థిక మోసం కేసులో ఇద్దరిని అరెస్టు చేసినట్లు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల ప్రకారం కోరుట్ల పట్టణానికి చెందిన రహమతి బేగం, మహమ్మద్ గౌసోద్దీన్లు పట్టణంలోని పటేల్ రోడ్డు,కాల్వగడ్డ ప్రాంతానికి చెందిన వారని, వీరు పట్టణంలో50 మంది వద్ద రూ.1,10,40,000లను అప్పుగా తీసుకు న్నారని,ఆ డబ్బుతో వ్యాపారం చేస్తూ, తమ అవసరాలకు వాడుకున్నారని తెలిపారు .2023 నుండి వీరు పరారీలో ఉండగా 2023లోనే వీరిపై కేసు నమోదు అయ్యిందని,ఆదివారం నిందితులు రహమతి బేగం,గౌసోద్దీన్లను హైద్రాబాద్లో అదుపులోకి తీసుకొని రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు.

## రైతులకు సరిపడా యూరియా అందించాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, ఆగస్టు 25 :** రైతులకు సరిపడా యూరియా అందించాలని కోరుతూ సోమవారం సారంగాపూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు, రైతులు మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు యూరియా కోసం రోడ్డెక్కె పరిస్థితి రావడం దారుణమని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచడంలో విఫలమయ్యా రన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు తేలు రాజు, నాయకులు గంగారెడ్డి, సత్యంరావు, ప్రసాద్,నరేష్,గంగాధర్, రమేష్, అంజి, వెంకటేష్, గంగాధర్, తిరుపతి, మల్లేశం,స్వామి,రైతులు పాల్గొన్నారు.

## విశ్వశాంతి ధర్మం కోసం బ్రహ్మకుమారీల సేవలు ప్రశంసనీయం




**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25 :** విశ్వశాంతి కోసం ధర్మం కోసం నిరంతరం కృషి చేస్తున్న బ్రహ్మ కుమారీల సేవలు ప్రశంసనీ యమని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బ్రహ్మ కుమారిల కేంద్రంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంయుక్త ఆధ్వర్యంలోని ర్వహిం చిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారం భించారు.ఆయన మాట్లాడుతూ విశ్వవ్యాప్తంగా శాంతి ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న బ్రహ్మకుమారీ ల సేవలను కొనియాడారు.రక్తదానం చేద్దాం విలువైన ప్రాణాలను కాపాడు దాం అన్న నినాదంతో బ్రహ్మకుమారీలు విశ్వ బంధుత్వ దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.రక్తదానం పట్ల ఎలాంటి అపోహలు ఉండరాదని రక్తమును ఉత్పత్తి చేయలేమని రక్తము ఇతరులకు దానం చేయడం వలన సమాజసేవ అవుతుందే తప్ప ఆరోగ్య పరమైనటువంటి ఎలాంటి అవరోధాలు ఉండవని ఆయన పేర్కొన్నారు.దేశ వ్యాప్తంగా ఈరోజు బ్రహ్మకుమారీల సమాజం ఆధ్వర్యంలో రక్తదానం నిర్వహిస్తున్నారని ఇది సమాజానికి ఎంతగానో ఉపయోగంగా ఉంటుంద న్నారు.మౌంట్ అబూ కేంద్రంగా విశ్వ వ్యాప్తంగా బ్రహ్మకుమారీలు సామాజిక సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ బాధ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, రోటరీ క్లబ్ బాధ్యులు టీవీ సూర్యం,రక్త దాతలు, బ్రహ్మకుమారి సమాజం సోదర సోదరీలు పాల్గొన్నారు.

## మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అగష్టు (25) :** నవభారత సాక్షరతా కార్యక్రమం లో భాగంగా జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో ని రైతు వేదిక లో మండల స్థాయి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం ను సోమవారం మండల విద్యాధికారి బందారి మధు ఆధ్వర్యంలో నిర్వహించారు.మండలంలోని ప్రతి గ్రామం నుండి ప్రభుత్వ ఉపాధ్యాయులు ఒకరు మరియు వివిఓ ఒకరు హాజరైయ్యారు. విద్యాధికారి మధు మాట్లాడుతూ అక్షరాస్యత ప్రాథమిక విద్య ప్రతి వ్యక్తి జీవితంలో అత్యంత కీలకమైనవి, ఇవి ఉంటేనే నేటి ఆధునిక సమాజంలో మనిషి మనుగడ సుఖంగా సాగుతుంది.ఎన్ఎస్‌పి 2020 ప్రకారం సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 200 గంటలు లేదా 3 నెలల కాలపరిమితితో వివిధ కారణాలవల్ల 15 సంవత్సరాలు ఆ పైబడిన చదువుకోని వయోజనులందరూ ఈ కార్యక్రమంలో అక్షరాస్యతతో పాటు కీలకమైన జీవన నైపుణ్యాలు నేర్చుకుంటారని చెప్పారు. గ్రామస్థాయిలో జరగబోయే ఉల్లాస్ కార్యక్రమంలో వాలంటీర్లకు శిక్షణ ఇచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం ఎ శంకర్, రిసోర్స్ పర్సన్స్ శివకుమార్,రఘునాథ్ మరియు ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ కోచ్ కోర్సులో ఉత్తీర్ణత

**చురకలు విలేకరి,ఎండపల్లి, ఆగస్టు 25 :** ఎండపల్లి మండలం గ్రామానికి చెందిన బైకనీ కొమురయ్య తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ధర్మారంలో ఫిసికల్ డైరెక్టర్ బైకని కొమురయ్య స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన అథ్లెటిక్స్ కోచ్ కోర్సులో ఉత్తీర్ణత సాధించి సర్టిఫికెట్ పొందారు. ఈ సందర్భంగా కొమురయ్యను పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్ సోమవారం పాఠశాల ఆవరణలో అభినందించారు. ఈ సర్టిఫికెట్ కోర్స్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బెంగళూరులో ఆరు వారాలు ట్రైనింగ్ కోచింగ్ లో మంచి ప్రావీణ్యం కలిగి ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కొమురయ్యను పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ కార్యదర్శి మారేపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ క్రీడాకారులు శ్రీనివాసరెడ్డి, రవీందర్ రెడ్డి, ఇబ్రహీం అభినందించారు.

## యూరియా కొరతను తీర్చాలని నిరసన



**చురకలు విలేకరి, మల్లాపూర్, ఆగస్టు 25 :** మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద రైతులు, బీఆర్ఎస్ నాయకులు రైతులకు యూరియా కొరతను తీర్చాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోడ్డుపై భైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో యూరియా వినియోగం అత్యధికంగా ఉంటుందని, ఈ సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా సరఫరా చేయకుండా నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. యూరియా కోసం అన్ని పనులు వదిలేసి రైతులు సొసైటీల వద్ద పడిగాపుల కాస్తూ క్యూలైన్లో నిలబడాల్సిన దుస్థితి నెలకొందని ఆవేధన వ్యక్తం చేశారు. ఇప్పటికైన ప్రభుత్వాలు రైతులు స్పందించి రైతులకు యూరియాను సకాలంలో అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సందిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, అధ్యక్షుడు తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బండి లింగస్వామి గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కాటిపెల్లి అదిరెడ్డి,నెరేళ్ల మోహన్ రెడ్డి, శరత్ గౌడ్, బిట్ల నరేష్,భూక్య గోవింద్ నాయక్,ఏనుగు రామ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బిజెపి అధ్యక్షునికి సన్మానం

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25 :** నిజామాబాద్లో సోమవారం జరిగిన పార్లమెంట్ బూర్ స్థాయి బిజెపి కార్యకర్తల సమ్మేళానానికి హాజరైన రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రామచంద్రరావు,నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్లను రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారిని డా.బోగ శ్రావణి శాలువా, పూలమాలలతో సన్మానించారు.

# మట్టితో చేసిన ప్రతిమలను పూజిద్దాం

**-పర్యావరణంకు ప్రేమికులవుదాం.!**

**-డాక్టర్ రతన్ సింగ్ ఠాకుర్**

**చురకలు ప్రతినిధి, హనుమకొండ ఆగస్టు 25 :** ఏవివి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో"మట్టి ప్రతిమలను పూజిద్దాం.పర్యావరణహిత ప్రేమికులనవుదాం" అనే పర్యావరణ పరిరక్షణ ర్యాలీని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ప్రముఖ పర్యావరణ వేత్త డాక్టర్ రతన్ సింగ్ ఠాకూర్ విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వినాయక చవితిని భక్తిశ్రద్ధలతో మట్టి వినాయకులను పూజించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని



వినాయకుడు అంటేనే ప్రకృతి కావున మట్టి వినాయకుల మరియు రసాయన రహిత రంగులను వాడి తద్వారా జల కాలుష్యాన్ని నివారించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏవీవి కళాశాల ఎన్ఎస్ఎస్ గత 20 సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని ప్రజలలో మార్పు వస్తుందని మట్టి వినాయకుల తయారీ చాలా పెరుగు తుందని ఇది ప్రస్తుతం 25% ఉన్నదని రానున్న రోజుల్లో 40% కావాలని చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే విద్యార్థులచే మట్టి వినాయకులను తయారుచేసి ర్యాలీ నిర్వహించడం జరిగినది దీని యొక్క ముఖ్య ఉద్దేశం" పిఓపి వద్దు మట్టి వినాయకులే ముద్దు "నినాదంతో పిఓపి మరియు భూమిలో కాలువని వ్యర్థాన్ని రసాయన రంగులను చెరువులు సరస్సులలో కలువకుండా చూద్దాం మరియు మట్టి వినాయకుల వల్ల కలుగు లాభాలను ప్రజలకు తెలియజేస్తూ గణేష్ పూజలో వాడే ఇరవై ఒక్క రకాల పత్రిలు వాటి ఔషధ గుణములతో సర్వ రోగాలు పోతాయని తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగినది. అనంతరం అనంతరం శ్రీనివాసరావు తయారుచేసిన ఔషధ మొక్కల విలువలకు సంబంధించిన గోడిపత్రికను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రిటైర్ అధ్యాపకుడు సర్వేశంగారు, సీనియర్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రబ్బాని, దేవిశ్రీప్రసాద్, సాకేత్, చిరంజీవి, దస్తగిరి, క్రాంతి ,భరత్ ,శివశంకర్ నమ్రత , చందన ,ప్రవళిక, మన్విత, సుహాన,వైష్ణవి తదితరులు పాల్గొన్నారు.

# గుండారంలో శ్రీ సత్యసాయి గ్రామోత్సవ వైభవం

**-గ్రామంలో ఆధ్యాత్మికత అనుభూతి**

**-గ్రామంలోని పలువురు సేవకులను గుర్తించి సత్కారం**

**-సత్యసాయి సమితి, 8వ కాలనీ కన్వీనర్ నూక రమేష్**

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 25 :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలో ఆదివారం రాత్రి సత్యసాయి వారి శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శ్రీసత్యసాయిబాబా వారి శతజయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమం శ్రీ సత్యసాయి గ్రామోత్సవం 8వ కాలనీ సమితి ఆధ్వర్యంలో గుండారం లో భక్తి, సేవా భావంతో వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున గ్రామ వీధుల గుండా భగవాన్ నామసంకీర్తన



భజన కార్యక్రమం, జి. రాజయ్య ఇంటి నుండి హనుమాన్ దేవస్థయ్ వరకు నిర్వహించిన స్వామివారి పల్లకీ సేవకు గ్రామస్తులు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంటింటా సాయి ప్రతి ఇంట సాయి కార్యక్రమంలో భాగంగా నూతన భక్తులకు స్వామివారి చిత్రపటాలను అందించారు. తదుపరి హనుమాన్ ఆలయంలో నిర్వహించిన శ్రీ సత్యసాయి గాయత్రి కర్పూర హెూమం, కుంకుమ పూజ, బాలవికాస్ వారిచే వేద పారాయణం, అష్టోత్తరం, తధితర ఆధాత్మిక కార్యక్రమాలను తిలకిస్తూ భక్తిలో లీనమయ్యారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య,ఆశా కార్మికులు, వైద్య సేవకులు ఏఎన్ఎం ఆలయ అర్చకులు,సేవకులు,ప్రభుత్వ ఉపాధ్యాయుల సేవలను కొనియా సన్మానించారు.భీమరథ శాంతి కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ఒకా జంటకు పాద పూజా చేసి ఘనంగా సన్మానించారు. భక్తి పారవశ్యంలో లీనమై అందరూ సంతోష సంబరాలతో జరుపుకున్న ఈ వేడుక అందరికి ఆధ్యాత్మికత అనుభూతి నిచ్చింది.భక్తితో స్వామివారిని వేడుకొని, నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రసాదం ఆరగించినారు. 8వ కాలనీ సత్యసాయి సమితి ప్రాథమిక సభ్యులు, భజన మండలి, వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి నిర్వహించిన ఈ ఉత్సవ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సమితి 8వ కాలనీ సమితి కన్వీనర్ నూక రమేష్ సందేశం ఇస్తూ అందరూ సామూహికంగా పెదవులతో ప్రార్థిస్తూ, తమ చేతులతో సేవ చేయాలని, లవ్ ఆల్-సర్వ్ ఆల్, హెల్ప్ ఎవర్-హార్ట్ నెవెర్ అనే సత్యసాయి నినాదంతో ముందుకు నడుస్తున్న సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతు గ్రామ సేవచేసి ముక్తిని పొందాలనే సత్యాన్ని, సాయి బోధనలు, సంస్థ సేవలను వివరించారు.ఇంకా ఈ గ్రామోత్సవంలో సత్యసాయి సమితి పెద్దపెల్లి జిల్లా కోఆర్డినేటర్లు రాజేశం, సుబ్బారావు, ఉదయ్, ఇందిరా కుమారి, సేవదల్ కే బుగ్గాజి, మహేందర్ రెడ్డి, హర్షిత్ రెడ్డి,టి.శ్రీనివాస్,భాస్కర్ మహిళా సేవా దళ్ రాజ్యలక్ష్మి,మల్లేశ్వరి,జి.రాజయ్య, టి శ్రీనివాస్, ఏ మహేందర్ రెడ్డి, ఆలయ కమిటీ, పుర ప్రముఖులు, గ్రామస్తులు, భక్తులు, బాల వికాస్ చిన్నారులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యూరియా కావాలా.. టోకెన్ తీసుకోవాల్సిందే..

**-యూరియా కోసం రాత్రి వేళలో క్యూలైన్‌లో నిలుచున్న రైతులు**

**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 25 :** యూరియా కావాలా.. టోకెన్ తీసుకోవాల్సిందే..యూరియా కోసం రాత్రి వేళలో క్యూలైన్ లో నిలుచున్న రైతులు సోమవారం ఈ సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రలో యూరియా కోసం మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల రైతులు నర్సింగాపూర్ ఫ్యాక్స్ గోదాం యూరియా లారీ లాగా లారీని మండల కేంద్రంలో అడ్డుకున్నారు. తమ గ్రామంలోని ఏరియాను దిగుమతి చేసి రైతుల పంపిణీ చేయాలని కోరారు. ఫ్యాక్స్ సొసైటీ అధికారులు నర్సింగా పూర్ సొసైటీ వద్దనే పంపిణీ చేస్తామని తెలియజేయడంతో రైతులు ససే మీరా అన్నారు.ఎస్సై తిరుపతి సంఘటన స్థలానికి చేరుకుని రైతులతో సొసైటీ అధికారులతో మాట్లాడి. రైతులు ప్రతి ఒక్కరూ టోకెన్ తీసుకోవాలని రైతులకు సూచించారు.ఎస్సై మాటలకు ఏకీభవించిన రైతులు క్యూలైన్లో నిల్చోని టోకెన్ తీసుకున్నారు.టోకెన్ తీసుకున్న రైతులు మంగళవారం ఉదయంమండల కేంద్రంలో యూరియా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.యూరియా కోసం రైతులు రాత్రి వేళలో గంటలు తరబడి టోకెన్లు తీసుకోవడం ఎప్పుడు ఇలాంటి సంఘటనను చోటు చేసుకోలేదని,రైతులకు యూరియా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.



## పదివేల రూపాయలు ప్రభుత్వపరంగా అందజేత

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఆగస్టు 25 :** కమాన్ పూర్ మండలం రొంపి కుంట గ్రామంలో 10000 రూపాయలను పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి ఎంపీడీవో గంగాల లలిత సోమవారం



అందజేశారు.రొంపిగుంట గ్రామపంచాయతీ లో పారిశుధ్య కార్మికునిగా పనిచేస్తున్న పులిపాక శంకర్ అనే పారిశుధ్య కార్మికుడు అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు. కృతని కుటుంబానికి ప్రభుత్వపరంగా వచ్చే పదివేల రూపాయలను ఎంపీడీవో లలిత మృతదేహానికి నివాళులర్పించి మృతుని భార్య లతకు పదివేల రూపాయల నగదును దహన సంస్కారాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శులు ముల్మారి తిరుపతి ప్రవళిక తో పాటు నాయకులు పులిపాక రాయలింగు తదితరులు ఉన్నారు.

## ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్లో నైపుణ్యం పెంపొందించుకోవాలి



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 25 :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ శోభారాణి ఆధ్వర్యంలో ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. అన్ని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పోటీల్లో పాల్గొని ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ లో విద్యార్థులు ఎవరైతే ప్రథమ,ద్వితీయ, తృతీయ పొందినవారు.సెప్టెంబర్ 7,8 వ తేదీ జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారనీ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి,టి.వెంకట్రాజయ్య,ఎల్.రాజు,కె.సత్యనారాయణ, జి.ఉమ్మారెడ్డి, రాజశేఖర్, గంగరాజు, స్వప్న పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు పలు పార్టీ నేతల పరామర్శ



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 25 :** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పరామర్శించారు.ఆరు రోజుల కిందట ఎమ్మెల్యే రెండో సోదరుడు కవ్వంపల్లి రాజేశం అనారోగ్యంతో మరణించగా సోమవారం కరీంనగర్‌లోని వాల్మీకి నగర్‌లో గల కవ్వంపల్లి నివాసానికి ఇచ్చేసి రాజేశం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్,ఆ పార్టీ కౌన్సిల్ సభ్యులు అందె స్వామి, పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు టేకుమళ్ళ సమ్మయ్య, బోయిని తిరుపతి, జిల్లా కౌన్సిల్ సభ్యులు న్యాలపట్ల రాజు,బూడిద సదాశివ ఉన్నారు.అలాగే డిసిసి మాజీ అధ్యక్షుడు, కరీంనగర్ మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం,జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత జువ్వాడి నర్సింగరావు, కిమ్స్ రవీందర్ రావు,పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు జైపాల్ ముదిరాజ్ జొన్నల రమేష్ మాదాసు శ్రీనివాస్ కూడలి దామోదర్, గజ్జెల స్వామి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రబెల్లి రవీందర్, టిడిపి ఆర్టిఐ విభాగం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు దాసరి రామకృష్ణారెడ్డి తదితరులు పరామర్శించారు.అలాగే జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దేశిని కోటి, పార్టీ నాయకులు దొంత రమేష్ జిల్లెల్ల తిరుపతి గౌడ్ మిడిదొడ్డి రాజు తదితరులు పరామర్శించారు.అంతకు ముందు పెద్దపల్లి శాసనసభ్యులు సిహెచ్ విజయ రమణారావు కూడా పరామర్శించారు.

# ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25 :** ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. సోమవారం కలెక్టరెట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్, ఆర్డీఓలతో తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 48 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. ఎస్.లత, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, వివిధ జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఆగస్టు 25 :** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. సోమవారం జగిత్యాల పట్టణంలోని భవానినగర్లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ గ్లర్స్ రెసిడెన్షియల్ స్కూల్, జూనియర్ కళాశాలను స్థానిక నాయ కులతో కలసి ఎమ్మెల్యే డా.సంజయ్ సందర్శించారు. ఈసందర్భంగా హాస్టల్లోని స్టోరూం,వంటగదిని పరిశీలించి నిర్వహకులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యార్థులకు మెన్చార్జీలు సరిపోవడం లేదని గ్రహించి ,3వ తరగతి నుండి 7వ తరగతి విద్యార్థుల మెస్ చార్జీలను రూ.950 నుండి రూ. 1330కి, 8వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు రూ.1100 నుండి రూ. 1540కి, ఇంటర్ విద్యార్థులకు రూ. 1500 నుండి రూ.2100లకు పెంచామన్నారు.



విద్యార్థినిలకు కాస్మోటిక్ చార్జీలను సైతం ప్రభుత్వం పెంచిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో గురుకులాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతులు కల్పిస్తున్నామన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.

# ఖాజీపూర్ వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యం వద్దు

**-అసదుద్దీన్ ఒవైసీ కృషి ఫలితంగానే విచారణలో పురోగతి**
**-ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ముస్లిం సమాజానికి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**
**వక్ఫ్ బోర్డు చైర్మన్ కు ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ వినతిపత్రం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఆగస్టు 25 :** కొత్తపల్లి హావేలి మండలంలోని ఖాజీపూర్ వక్ఫ్ బోర్డు కు సంబంధించిన, కోట్లాది రూపాయల విలువ చేసే 55ఎకరాల భూమిని, కబ్జా దారుల నుండి స్వాధీనం చేసుకోవడం లో ఆలస్యం చేయవద్దని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. సోమవారం కరీంనగర్ పర్యటనకు వచ్చిన వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేన్కి, గులాం అహ్మద్ వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా గులాం



అహ్మద్ మాట్లాడుతూ..2016లో ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ గతంలో అన్యాక్రాంతం అయిన ఖాజీపూర్ వక్ఫ్ భూమిని విచారణ జరిపి స్వాధీనం చేసుకోవాలని, లెటర్ ఇచ్చిన నేపథ్యంలో,విచారణ పూర్తయిన ప్పటికీ అట్టి భూమి స్వాధీనాన్ని ఆచరణలో అమలు చేయాలని కోరారు. వక్ఫ్ యాక్ట్ 1990 గెజిట్ ప్రకారం ఖాజీపూర్ రెవెన్యూ పరిధిలోని 122, 126,129,154,171 సర్వే నెంబర్లలో 55ఎకరాల 22గుంటల భూమి వక్ఫ్ బోర్డ్ దేనని తేలిందన్నారు. ఈవక్ఫ్ భూమిలో కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఫామ్ హౌస్ ఉందన్నారు. 2018, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వందలాది మంది కరీంనగర్ ముస్లింల సమక్షంలో ఖాజీపూర్ భూమి వక్ఫ్ బోర్డుదని తేలితే,తన ఆధీనంలో ఉన్న భూమితో పాటు అదనంగా మరో 5ఎకరాలు కలిపి ఇస్తానని, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నాడు చెప్పిన మాటకు కట్టుబడి ఉండాలన్నారు. ఆనాడు గంగుల కమలాకర్ చేసిన వాగ్దానానికి కట్టుబడి, ఎంఐఎం పార్టీ పిలుపుతో, కరీంనగర్ ముస్లిం సమాజం క్లిష్ట పరిస్థితుల్లో రెండుసార్లు ఓట్లేసి గెలిపించారని గుర్తు చేశారు. ఈ 55ఎకరాల వక్ఫ్ భూమిలో కరీంనగర్ ముస్లింల అవసరాల కోసం 30 ఎకరాల్లో ఈద్గా, 10ఎకరాల్లో మినీ హజ్ హౌస్,10ఎకరాల్లో మైనారిటీ స్టడీ సర్కిల్, ఇంటిగ్రేటెడ్ మైనారిటీ కేజీ టు పీజీ స్కూల్ కాలేజ్ కాంప్లెక్స్, మిగతా భూమిలో మినీ స్టేడియం నిర్మాణాలకు గానూ, ఈఖాజీపూర్ వక్ఫ్ బోర్డుభూమి రాబోయే యాభై సంవత్సరాల భవిష్యత్తు ముస్లిం తరాలకు సరిపోతుందన్నారు. గత కాంగ్రెస్ హయాంలో చింతకుంట లో ఈద్గా కు కేటాయించిన స్థలం వివాదంలో ఉందని, మొన్న బీఆర్ఎస్ హయాంలో కొత్తపల్లిలో ఈద్గా కోసం స్థలం కేటాయించామని చెప్పిన అంశం గాలిలో మేడలా కేవలం కాగితాలకే పరిమితమైందని, కరీంనగర్ ముస్లిం సమాజానికి మాయ మాటలు చెప్పి, మసిపూసి మారేడు కాయ చేయడం తగదన్నారు. ఇవన్నీ ముస్లింల సమస్యలు పరిష్కారం కావాలంటే, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇప్పుడైనా కరీంనగర్ ముస్లిం సమాజానికి పూర్తిస్థాయిలో మేలు జరగాలంటే ఖాజీపూర్ వక్ఫ్ భూమిని స్వాధీనం చేసుకోవాలని కోరారు. కరీంనగర్లో ప్రధాన కూరగా యల మార్కెట్ భూమిని అదాలత్ మజీద్ కు అప్పజెప్పాలని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ వారు తప్పుడు పత్రాలతో కోర్టులో కేసు వేశారన్నారు. గత బిఆర్ఎస్ పార్టీ హయాంలో మున్సిపల్ కార్పొరేషన్ కోర్టులో వేసిన కేసును విత్ డ్రా చేసుకోని, అదాలత్ మజీద్ కు భూమిని ఇవ్వాలన్న అంశం 2023అసెంబ్లీ ఎన్నికల సమయంలో బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ, మున్సిపల్ మంత్రి కేటీఆర్, జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ల మధ్య మాట ముచ్చట జరిగినప్పుడు తాను ఉన్నానని, కానీ అది ఆచరణలో సాధ్యం కాలేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని కూరగాయల మార్కెట్ స్థలాన్ని అదాలత్ మస్జిద్కు అప్పగించాలన్నారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల, భూముల పరిరక్షణ కు ఎంఐఎం పార్టీ అలుపెరగకుండా పోరాటం చేస్తుందన్నారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి ఇద్దరికీ తీవ్ర గాయాలు



**చురకలు విలేఖరి వీణవంక ఆగస్టు 25 :** వీణవంక మండల పరిధిలోని హిమ్మత్నగర్, పోతిరెడ్డిపల్లి గ్రామాల మధ్య రహదారిలో రోడ్డు గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. పలు యాక్సిడెంట్లు జరిగినా గాని అధికారులు ఎవరు స్పందించడం లేదు. పోతిరెడ్డిపల్లి నుండి ఇసుక రవాణా చేయడం వల్ల రోడ్డు గుంతల మయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నాయని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. సోమవారం హిమ్మత్ నగర్ గ్రామానికి ఉండాటి సారయ్య ఉండాడి శాంత భార్యాభర్తలు ఇద్దరు ద్విచక్ర వాహనంపై జమ్మికుంట కి వెళ్తుండగా పోతిరెడ్డిపల్లి గ్రామ శివారులో రోడ్డు గుంతలుగా మారి అదుపుతప్పి రోడ్డు ప్రమాదం జరగా వారిని గ్రామస్తులు ప్రైవేట్ వాహనంలో ఓ జమ్మికుంట ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎంపీడీఓకు సన్మానం



**చురకలు విలేకరి, ఎండపల్లి, ఆగస్టు 25 :** ఎండపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బాధ్యతలు స్వీకరించిన నరేష్ కుమార్ను సోమవారం మండల మాజీ సర్పంచులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్బంగా గత సర్పంచ్ పదవి కాలంలో చేసిన మన ఊరు మనబడి, కుల సంఘాల భవనాల నిర్మాణం, నూతన సిసి రోడ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ సంబంధించిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు వీలైనంత త్వరగా విడుదల అయ్యే చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండపల్లి మాజీ సర్పంచ్ మారం జలంధర్ రెడ్డి, కొత్తపేట మాజీ సర్పంచ్ కొమ్ము రాంబాబు, గుడిసెలపేట మాజీ సర్పంచ్ మెతుకు స్వరూప స్వామి పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల వినతి



**చురకలు విలేకరి,మెట్పల్లి, ఆగస్టు 25 :** మెట్ పల్లి రేషన్ డీలర్లు తమకు రావాల్సిన కమిషన్ విడుదల చేయాలని కోరుతూ సోమవారం ఆర్డీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 5 నెలలుగా కమిషన్ రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని డీలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రేషన్ డీలర్ల కమిషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి పట్టణ, మండల రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఎంపికి శుభాకాంక్షలు తెలిపిన నాయకుడు



**చురకలు విలేకరి, కోరుట్ల, ఆగస్టు 25 :** నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ జన్మదినం సందర్భంగా సోమవారం ఆయనను నిజామాబాద్లో బిజెపి రాష్ట్ర నాయకులు ఇందూరి సత్యం మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు రాంచందర్రావును కలిసి రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# స్థానికంగా ఉండని అధికారులపై ఫిర్యాదు చేస్తాం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 25 :**

కమాన్‌పూర్ మండలం లో స్థానికంగా ఉండని అధికారులపై ఫిర్యాదు చేస్తామని బిజెపి నాయకులు మచ్చగిరి రాము కొయ్యడ అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ పశు వైద్యశాల అస్తవ్యస్తంగా మారింది అని పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మచ్చగిరి రాము మండల అధ్యక్షుడు కొయ్యడ సతీష్ ఆరోపిం చారు.బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కమాన్ పూర్ మండలంలోని కార్యాల యం సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశు



వులకు సీజనల్ వ్యాధులు వచ్చిన పట్టించుకునే నాథుడే కరువాయాడని పేర్కొన్నారు.అలాగే అంగన్వాడిలో త్రాగునీటి సమస్య ఉందని గ్రామ పంచాయతీ కార్యాలయం వెళ్లి పలు సమస్యలను గ్రామపంచాయతీ కార్యదర్శి విన్నవించడం జరిగిందని వారు పేర్కొన్నారు.దోమల నివారణకు పాగింగ్ చేయాలని కోరారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కొందరు స్థానికంగా ఉండడం లేదని అలాగే మంజుల వివరాలకు వస్తే బీపీ మాత్రలు మరియు సీజనల్ సంబంధించిన దురద ఎలర్జీ వంటి వ్యాధులకు మందులు లేవని సిబ్బంది తెలిపారని వెంటనే దీనిపై డిఎంహెచ్ఓకు తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ బిజెపి నాయకులు మట్ట శంకర్ ఇరుగు రాళ్ల పోచం, జంగేపల్లి అజయ్ మల్లారపు అరుణ్ బర్ల సదానందం ముదిరాజ్ పంతకాని విశ్వతేజ పెద్దపల్లి శ్యాంసుందర్ పిల్లి చంద్రయ్య మూర ప్రశాంత్ పిడుగు రమేష్ ఆసం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గణేశ విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి

## -ఎస్సై కొట్టే ప్రసాద్

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 25 :** వినాయక చవితి సంద ర్భంగా గణేష్ మండపాల్లో ఏర్పాటు చేసే వారు తప్పకుండా అనుమతి తీసుకోవాలి అని ఎస్సై కొట్టే ప్రసాద్ అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక విగ్రహాల ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా



అనుమతి తీసుకోవాలన్నారు. విగ్రహాల కు జియో టాకింగ్ చేయడం జరుగు తుందని నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా చూసుకునే బాధ్యత ఆయా గణేశ కమిటీల పై ఉందని అన్నారు. గణేష్ మండపాల వద్ద మూడు ముక్కలాట గాని రాత్రిపూట డీజే సౌండ్ గానీ ఏర్పాటు చేయకూడదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలకు ఆజ్యం పోస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యుత్ మండపాలకు తప్పనిసరిగా విద్యుత్ శాఖ అధికారులతో అనుమతి తీసుకొని పెట్టాలని అన్నారు. లక్కీ డ్రా లు గాని ఎటువంటి అవాంఛనీయ సంఘుట నలకు చోటు ఇవ్వకూడదని పేర్కొ న్నారు. ఈ సమావేశంలో ఏఎస్ఐ రహీం తదితరులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## -షీ టీం ఇంచార్జి స్నేహలత

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 25 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి అని రామగుండం షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి, రంగంపల్లి లోని శ్రీ చైతన్య ఒకేషనల్ జూనియర్ కాలేజీ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్,



బ్యాడ్ టచ్,ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయట పడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని,ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని,ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని,అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ సభ్యులు మౌనిక,సురేష్ మరియు,ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రారంభోత్సవంలో పాల్గొన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఆగస్టు 25 :** రామగిరి మండలం బేగంపేట క్రాస్ రోడ్ వద్ద శివాని ఆన్లైన్ సర్వీస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొన్నారు.శివాణి ఆన్‌లైన్ సర్వీస్ (మీ సేవ) కేంద్రం నూతన షాప్ ప్రారంభోత్సవంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు.రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో సూర్య వెలుగు జిల్లా స్టాపర్ పొన్నం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శివాణి ఆన్‌లైన్ సర్వీస్ (మీ సేవ) కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు, నాగేపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు హాజరయ్యారు.

## పెండింగ్‌లో ఉన్న షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయాలి

**చురకలు విలేకరి, జగిత్యాల, ఆగస్టు 25 :** జగిత్యాల అర్బన్, రూరల్ మండలాల్లో పెండింగ్ లో ఉన్న షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేయాలని కోరుతూ సోమవారం జగిత్యాల సెంట్రల్ ముస్లిం కమిటీ అధ్యక్షులు ఎంఏ.బారీ ప్రజావాణిలో జిల్లా అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎంఏ.బారీ మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా జగిత్యాల అర్బన్ మండలంలో 52,రూరల్ మండలంలో 10 షాదీ ముబారక్ చెక్కులు పెండింగ్‌లో ఉన్నాయని, గత నెలలో జారీ చేసిన చెక్కులు ఇప్పటికి లబ్ధిదారులకు అందించలేదన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి లబ్ధిదారులకు మంజూరైన షాదీ ముబారక్ చెక్కులను వెంటనే పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చురకలు విలేకరి,మల్లాపూర్,ఆగస్టు 25 :** ప్రజలు సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని మెట్ పల్లి సిఐ అనిల్ కుమార్ సూచించారు. ఇటీవల జరిగిన ఓ సోషల్ మీడియా కేసుకు సంబంధిచి వివరాలను వెల్లడించారు. మల్లాపూర్ మండలంలోని రాఘవపేట గ్రామంలో గతంలో జరిగిన గొడవలకు సంబంధించి పాత కక్షలు మనసులో పెట్టుకున్న ఓ యువతి సోషల్ మీడియాలో ఫేక్ అకౌంట్ సృష్టించి రెండు కుటుంబాలకు చెందిన వ్యక్తుల పరువు తీసేందుకు ప్రయత్నించిన క్రమంలో అదే గ్రామానికి చెందిన భార్య, భర్తలకు గొడవలు జరగడానికి అబ్బాదప్పు కథనాలు సోషల్ మీడియాలో ప్రచారం చేసి మరొక వ్యక్తిపై ఎలాంటి ఆధారాలు లేకున్నా అతడిపై ఆరోపణలు చేసిందని ఆమెను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ నకిలీ ప్రొఫైల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని అపరిచిత వ్యక్తుల మెసేజ్లకు నమ్మి, స్పందించవద్దని, వ్యక్తిగత సమాచారం బ్యాంక్ వివరాలు, పాస్వర్డ్ ఇతరులతో పంచుకోవద్దని,పరువుకు భంగం కల్గించే వారిపై చర్యలు తప్పవని, ఆన్లైన్లో ఎవరిపైనైనా అసత్య ఆరోపణలు చేయడం, వ్యక్తిగత పరువుకు భంగం కలిగించే పోస్టులు పెట్టడం చట్టపరంగా నేరమన్నారు .సైబర్ నేరానికి గురైనట్లు బావిస్తే వెంటనే పోలీసే స్టేషన్లో ఫిర్యాదు చేయాలన్నారు.

## టీహబ్‌ను సందర్శించిన కోరుట్ల విద్యార్థులు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి, ఆగస్టు 25 :** కోరుట్ల నియోజకవర్గానికి చెందిన డిగ్రీ కళాశాలల విద్యార్థులు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌తో కలసి హైద్రాబాద్లోని టీహబ్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ కాలం వేగంగా మారుతుందని,పరిస్థితులు కొత్తవిగా మారుతున్నాయని,నేటితరం విద్యార్థులు కొత్త ఆలోచనలతో ముందుకు వస్తేవే దేశం. రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. టీహబ్ ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ అని,తెలంగాణలో టీహబ్ ఉండటం గర్వకారణమన్నారు. విద్యార్థులకు ఏ అవసరమున్నా టీహబ్ నిర్వహకులు అండగా ఉంటారని, విద్యార్థులు తమ లక్ష్యాలకు అనుగుణంగా చదువుతూ తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలన్నారు.విద్య,ఉద్యోగ రంగాల్లో విద్యార్థులకు తన వంతుగా సహకారం అందిస్తానన్నారు.

## గణపతి నవరాత్రులు శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఆగస్ట్ 25 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం లో భక్తిశ్రద్ధలతో శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలని ధర్మపురి సీఐ రామనరసింహారెడ్డి కోరారు. సోమవారం వెల్గటూర్ ఉమ్మడి మండలంలో గణపతి నవరాత్రి ఉత్సవాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు సూచనలు చేశారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు నిబంధనలుపాటిస్తూమండపాల వద్ద సరైన జాగ్రత్తలు తీసుకో వాలని, విద్యుత్ లైన్లతో ప్రమా దాలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. గణేష్ నిమజ్జనం పండగ వాతావరణం లోఎలాంటి గొడవలు లేకుండా అందరు కలిసిమెలసి ఊరేగింపులో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో వెల్గటూర్ ఎస్సై ఉమసాగర్ మాట్లాడుతూ తగు సూచనలు చేసి అవగాహన కల్పించారు.వెల్గటూర్, ఎండప ల్లి గణేష్ మండపాల నిర్వాహకు లు, ప్రజలు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

**-టౌన్ ఇన్స్పెక్టర్ టీ కరుణాకర్**

**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, ఆగస్టు, 25 :** హుజురాబాద్ పట్టణంలో సిటీ ఫంక్షన్ హాల్ జరిగిన గణేష్ పండుగ సందర్భంగా అన్ని వర్గాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో హుజురాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ టీ కరుణాకర్ మాట్లాడుతూ అన్ని పండుగలకు అందరూ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి ఒకరి పండుగలకు మరొకరు సహకరించు కోవాలి అలాంటప్పుడే పట్టణమంతా ప్రశాంత వాతావరణ కొనసాగుతుంది గణేష్ పండుగ సందర్భంగా ప్రతి ఒక్కరు మంటపం వద్ద చాలా జాగ్రత్తగా ఉండాలి విద్యుత్ సరఫరా అయ్యేట ప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలి సినిమా పాటలు డ్యాన్సులు అలాంటివి చేయకూడదు గణేష్ కు సంబంధించిన ఏదైనా గీతాలు వేసుకుంటూ గణేష్ పూజలు చేసుకుంటూ ఉండాలి గణేష్ మంటపం వద్ద రాత్రి పూట తాగకుండా మంచి వాతావరణంలో భగవంతుని వద్ద ఉండాలి గణేష్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు సంబంధించిన మిలాద్-ఉన్-నబి జాగినీకి రాత్రి వస్తుంది కనుక హిందూ ముస్లింల పండుగలు ఒకేసారి రావడం కూడా చాలా సంతోషం మన వద్ద తెలంగాణలో గంగా జమున తహసిబ్ ఉంది కనుక అందరూ కలిసిమెలిసి



అందరూ కలిసి పండుగలు జరుపుకోవాలి హుజురాబాద్ మండలంలో ఎటువంటి ప్రవచన సంఘటనలు ఏ రోజు కూడా జరగలేదు అందరూ కలిసి అన్ని పండుగలు జరుపుకుంటారు కనుక ప్రశాంత వాతావరణంలో పండుగలు అందరూ జరుపుకుంటున్నాం గణేష్ మండపం వద్ద ఏదైనా అవసరం ఉన్నచో వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వండి మరియు హుజురాబాద్ మండలంలో ఎక్కడ ఎక్కడ గణేష్ ను మండపం పెడుతున్నారు వారు తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని హుజురాబాద్ సిఐ టి కరుణాకర్ ప్రజలందరికీ కోరినారు గణేష్ మండపం ఏ యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు ఆ సమాచారం కూడా పోలీస్ గ్రూపులో సమాచారం ఇవ్వాలని హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ కోరారు హుజురాబాద్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ షేక యూనుస్ అహ్మద్ అలీ మాట్లాడుతూ గణేష్ ను జిల్లాల నుండి తీసుకొని వచ్చేటప్పుడు చాలా జాగ్రత్తగా రావాలి ఎందుకంటే గణేష్ హైట్ బాగా ఉంటుంది కనుక విద్యుత్ వైర్లు తగిలి అవకాశాలు ఉంటాయి ఎందుకంటే గణేష్ విగ్రహం మీద ఐరన్ తో చుట్టూ ఉంటుంది అలాంటప్పుడు ఐరన్ కు విద్యుత్తు తీగలు తగిలినట్లు అయితే షార్ట్ వస్తుంది కనుక చాలా జాగ్రత్తగా వెళ్లేటప్పుడు మరియు తిరిగి గణేష్ విగ్రహం గ్రామానికి తీసుకొని వచ్చేటప్పుడు గ్రామములో విద్యుత్ తీగలు కిందికి ఉంటాయి కనుక ఒక కట్టెతో పైకి ఎత్తిన తర్వాత గణేష్ విగ్రహానికి మెల్లగా విద్యుత్ తీగల కింది నుండి తీసుకొని రావాలి గ్రామానికి తీసుకొని వచ్చినప్పుడు రోడ్ వెడల్పు కూడా బాగా ఉన్నట్టయితే చాలా బాగుంటుంది చిన్నగా ఉండి రోడ్డు వెడల్పు ఉన్నట్టయితే గణేష్ విగ్రహం పెద్దది ఉంటే ఆ వాడల్లో రావడానికి వెళ్లడానికి కొంత ఇబ్బంది ఉంటుంది కనుక గణేష్ విగ్రహాలు తీసుకొని వచ్చేటప్పుడు మన వాడలో ఉన్న సంధి వెడల్పు ఎంత ఉంది అని కూడా చూడాలి గణేష్ విగ్రహాన్ని మండపంలో కూర్చోపెట్టినప్పటి నుండి మళ్ళీ తీసుకొని వెళ్లే వరకు చాలా జాగ్రత్తగా గణేష్ మండపం వద్ద అందరూ ఉండాలి అనే షేక్ యూనస్ అహ్మద్ అలీ అన్నారు ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తో పాటు మజీద్ ఇమాములు మహమ్మద్ షాకీర్ మీర్జా ఇమ్రాన్ బేగ్ షేక్ నయీమ్ ముస్లిం మైనార్టీ నాయకులు సయ్యద్ అబ్దుల్ అజీమ్ సయ్యద్ సలీం మహమ్మద్ బాసూమియా నవాబ్ ముసమిల్ క్రైస్తవులు ఫాదర్స్ మరియు గణేష్ మంటపం నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ మండపం వద్ద చాలామంది గణేష్ కు పూజలు చేయడానికి మహిళలు పిల్లలు అందరూ వస్తూ ఉంటారు కనుక వారి అందరిని కోతుల నుండి మరియు కుక్కల నుండి వారందరినీ కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలి ఎందుకంటే గణేష్ వద్ద పూజ చేసిన తర్వాత కొబ్బరి ముక్క పట్టుకొని తిరిగి వచ్చేటప్పుడు హుజురాబాద్ పట్టణంలో అన్ని వాడలలో కొన్ని వేలాది కోతులు నివసిస్తున్నాయి వారి నుండి హుజురాబాద్ పట్టణం ప్రజలకు కాపాడాలని హుజురాబాద్ టౌన్ సిఐ టీ కరుణాకర్ కు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేయగా హుజురాబాద్ టౌన్ సీఐ టీ కరుణాకర్ మాట్లాడుతూ అడవి శాఖ మరియు మున్సిపల్ శాఖ అధికారులకు నేను కూడా వారితో మాట్లాడతాను అని హుజురాబాద్ టౌన్ సిఐ కరుణాకర్ హామీ ఇచ్చారు.

# ఓట్ చోరీతోనే రేవంత్ రెడ్డి గెలిచారా?

**-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు గర్హనీయం**

**-అది జనహిత పాద యాత్ర కాదు... జన ద్రోహ పాద యాత్ర**

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ ఆగస్టు 25 :** ఓట్ చోరీతో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందా? బిజెపి ఓట్ చోరీ చేసి తెలంగాణలో 8 ఎంపీ సీట్లు గెలిచిందని మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలు గర్హనీయమని, ఆయన బిజెపిపై, కేంద్ర మంత్రి బండి సంజయ్ పై చేసిన వ్యాఖ్యలన బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఖండించారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు చేస్తున్నది జనహిత పాద యాత్ర కాదని.. అది జన ద్రోహ పాద యాత్ర అని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 20 నెలలు పూర్తయిందని కానీ జిల్లాకు చేసిన అభివృద్ధి



శూన్యమని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కార్యక్రమాలు వివరించకుండా బిజెపిపై బండి సంజయ్ పై బండి సంజయ్ కుమార్ పై అనవసర విమర్శలు చేశారని అభివృద్ధి సంక్షేమ గురించి చెప్పుకోవడానికి వారికి ఏమీ లేదని అన్నారు. నాడు అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలు హామీలు ఇచ్చిరాష్ట్ర ప్రజలను దగా చేశారని మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేక కాంగ్రెస్ నేతలు బిజెపిపై విమర్శలు చేస్తున్నారని తద్వారా ఎన్నికల హామీల నుండి ప్రజల మనసును మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. దొంగ ఓట్లు వేయడంవల్లే బండి సంజయ్ గెలిచారని చెప్పడమంటే కరీంనగర్ పార్లమెంట్ ప్రజలను మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను అవమానించినట్లేన న్నారు.ఆయన తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఏం చేయాలని పరితపించే నేత బండి సంజయ్ అని,ఎంపీగా, కేంద్ర మంత్రిగా సర్వతో ముఖాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఘనత బండి సంజయ్ కి దక్కుతుందన్నారు. బండి సంజయ్ కుమార్ పై పార్లమెంట్ ప్రజలు పూర్తి విశ్వాసం ఉంచారని, అందుకే రెండోసారి ఆయనను బ్రహ్మాం డమైన మెజారిటీతో గెలిపిం చారని తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల పేరుతో 10 శాతం రిజర్వేషన్లను ముస్లింలకు కట్టబెట్టి బీసీల గొంతు కోస్తుంటే పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ నోరెందుకు మెదపడం లేదని గంగాడి ప్రశ్నించారు. ఢిల్లీలో రాహుల్, ఒవైసీ, రేవంత్ రెడ్డి కలిసి బీసీల పేరుతో ముస్లింలకు లాభం చేకూర్చాలని కుట్ర చేసింది వాస్తవం కాదా?అని ప్రశ్నించారు.బీసీ నాయకుడై న మహేష్ కుమార్ గౌడ్ బీసీ రిజర్వేషన్ల విషయంలో నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు.మైనారి టీ ఓట్ల కోసం హిందువులకు అడుగ డుగునా అన్యాయం చేస్తుంటే ఎన్నడైనా మాట్లాడారా? హిందువులపై దాడులు చేస్తున్న ఎంఐఎంతో పొత్తేందని ఏనాడైనా కాంగ్రెస్ ను నిలదీశారా? అని ఆయన ప్రశ్నించారు.దొంగ ఓట్లుంటే మొత్తం 17 మంది బీజేపీ ఎంపీలు రాష్ట్రంలో గెలిచి ఉండేవారని, 8 ఎమ్మెల్యే సీట్లకు బదులుగా ఇంకా ఎక్కువగా వచ్చేవని,అధికారంలోకి కూడా వచ్చేవాళ్ళమని కాంగ్రెస్ పార్టీ ఇలాంటి బూటకపు ప్రచారాన్ని మాను కోవాలని హితవు పలికారు. ఓటర్ లిస్ట్ ల వ్యవహారాలను అధికార యంత్రాం గం చూస్తుందని ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని దమ్ముంటే దొంగ ఓట్లు ఉంటే బయట పెట్టాలని ఆయన సవాల్ చేశారు.విలేకరుల సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, జిల్లా కార్యదర్శి నరసింహ రాజు, బింగి కరుణాకర్, పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు,మండల అధ్యక్షులు రాముల కొమురయ్య,జమ్మికుంట మండల అధ్యక్షులు సంపత్ రావు,కౌన్సిలర్ పైళ్ళ వెంకట్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, యాళ్ళ సంజీవ రెడ్డి, కాశెట్టి కుమార్, గంగిశెట్టి ప్రభాకర్, నరాల రాజశేఖర్, తిప్పబత్తిని రాజు గుర్రం, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల,ఆగస్టు 25 :** జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వహించి హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి పొందిన వెంకట్ రావు సోమవారం జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎస్పీ హెడ్ కానిస్టేబుల్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి పదోన్నతి శుభాకాంక్షలు తెలియజేశారు. పెరిగిన బాధ్యతను క్రమశిక్షణాయుతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని, గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

## ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి

**-తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి**

**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 25 :** మానకొండూర్ జడ్పి పాఠశాల లో రేపు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా అందించే ఉచిత సైకిల్ పంపిణీ కార్యక్రమానికి కార్యకర్తలు,ప్రజలు హాజరై విజయ వంతం చేయాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి సోమవారం నాటి ప్రకటన లో కోరారు.మోదీ కానుక పేరిట ప్రభుత్వ పాఠశాల లో మాత్రమే పదవతరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల కోసం బండి సంజయ్ ఇస్తున్నటువంటి ఉచిత సైకిల్ లు మండలం లోని 11 గ్రామాల్లోని జడ్పి పాఠశాలలో విద్యనభ్య సిస్తున్నటువంటి వివిధ గ్రామాలకు సంబందించిన పాఠశాలల హెచ్ ఎం ల ద్వారా తీసుకున్న సమాచారం ప్రకారం 678 విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత సైకిల్ లు రానున్నాయని



తెలిపారు.నియోజకవర్గ స్థాయిలో రేపు జరిగే సమావేశంలో ఎల్ఎండి, నుస్తులా పూర్,మన్నెంపల్లి,మల్లాపూర్ గ్రామాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు మాత్రమే కేంద్ర మంత్రి చేతుల మీదుగా సైకిల్‌లు ఇవ్వబడతాయని, మిగతా గ్రామాలకు చెందిన వారికి ఆయా పాఠశాలల్లో నిర్ణయించిన తేదీల్లో ఇస్తారని ఈ విషయాన్ని సంబందిత గ్రామాల విద్యార్థిని,విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక కార్యకర్తలు దయచేసి గమనిం చాలని,ఈ విషయంలో ఆందోళన చెందవద్దని అధ్యక్షులు తెలిపారు.

# పిసిసి అధ్యక్షుని దిష్టి బొమ్మ దహనం



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ ఆగస్టు 25 :** కేంద్ర మంత్రి బండి సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడమే కాకుండా,బీజేపీ కార్యకర్తలు బిచ్చగాళ్లంటూ మాట్లాడిన పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ దిష్టిబొమ్మను బీజేపీ కార్యకర్తలు సోమవారం దహనం చేసారు.సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ ఎం డి ఎస్ ఐ శ్రీకాంత్ గౌడ్ అక్కడకి చేరుకున్న పోలీసులు దిష్టి బొమ్మ ను దహనం చేయకుండా అడ్డుకున్నారు.తిమ్మాపూర్ రాజీవ్ రహదారి పై ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్,బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్,అన్నాడి రమణారెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, సుద్దాల సతీష్,బుడిగే మహేష్ గౌడ్,కామెర వినయ్,కామర పవన్ తదితరులు పాల్గొన్నారు.